ఎంపిఎల్ క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-మండపేట

పట్టణ యువ నాయకులు వి.సాయికుమార్ బాబు సహకారంతో స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళా శాల నందు ఏర్పాటుచేసిన మండపేట ప్రీమియర్ లీగ్ (ఎంపిఎల్) పోటీలను ఆదివారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎంఎల్ఎ వేగుళ్లను ఎంపిఎల్ సభ్యులు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మెళ్ల మహేష్, సిహెచ్.వర్మ, సిహెచ్.సునీల్, జె.మణి, ఎస్.అనిల్, కె.శ్రీను, టి.అభి, యు.సుబ్బు, సిహెచ్.తేజ, తదితర్లు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ వేగుళ్లను సత్కరిస్తున్న సభ్యులు

ముఖ్వన్నెల జెండా రెపరెపలు

ఘనంగా గణతంత్ర వేడుకలు

ప్రజాశక్తి - యంత్రాంగం

గణతంత్ర వేడుకలను ఆదివారం జిల్లా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. గణ తంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ సేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన పురస్కారాలు కలెక్టర్, ఎంపీ చేతులమీదుగా అందజేశారు. గణతంత్ర వేడుకల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

అమలాపురం: స్వేచ్ఛా భారతంలోని ప్రతి పౌరునికి స్వేచ్ఛా యుతమైన జీవనాన్ని ఇవ్వాలన్న సంకల్పంతో రాజ్యాంగ రచన జరిగిందనికలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక జి ఎంసి బాలయోగి క్రీడా ప్రాంగణం నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా యంత్రం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగం అంటే దేశానికి ప్రజలకు ప్రభుత్వానికి దిక్సూచి, మరియు కరదీపిక లాంటి దన్నారు.. తొలుతగా బాలయోగి క్రీడా ప్రాంగణం నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాయుధ దళాల పేరెడ్ గౌరవ వందనం స్వీకరించారు. సాయుధ పోలీస్, ఎన్‌సిసి క్యాడెట్ల సంప్రదాయ కవాతు గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. తదుపరి జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై ప్రగతి సందే శాన్ని వివరించారు. తదుపరి వివిధ పాఠశా లలకు చెందిన విద్యార్థుల సాంస్కృతి ప్రదర్శనలు ఆహుతులందరినీ అలరించాయి. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలలో డాగ్ శాండీ, డాగ్ స్పైడర్ షోలలో డాగ్‌లు గౌరవ అతిథులను నమస్కరించి చేసిన విన్యా సాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రభుత్వ అభివద్ధి సంక్షేమ కార్యక్రమా లకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖల శకటాలను ప్రదర్శించారు. శకటాల ప్రద ర్శనలో జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థకు ప్రథమ స్థానం,జిల్లా నీటి యాజ మాన్య సంస్థ శకటానికి ద్వితీయ స్థానం, జిల్లా పరిశ్రమల కేంద్రం, ఉద్యాన శాఖ సంయుక్త శకటానికి తతీయ స్థానం లభిం చింది. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన 305 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు బహుక రించారు. భారత రాజ్యాం గంపై ఇటీవల నిర్వహించిన క్విజ్ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీ గంటి హరీష్ మాదుర్, జెసి టి. నిషాంతి, జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావు, అడ్మిన్ ఎస్‌పి ప్రసాద్, డిఆర్ఒ రాజకుమారి, ఆర్‌డిఒలు కె. మాధవి, పి.శ్రీకర్, డి.అఖిల,జిల్లా స్థాయి అధి కారులు, సిబ్బంది, ప్రముఖ వ్యాఖ్యాత జివిఎస్.సుబ్ర హ్మణ్యం, వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: మండల పరిషత్ కార్యాలయం, నగర పంచాయతీ కార్యలయాల వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ టిఎస్.వెంకటాచారి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమం లో నల్లా సూర్య ప్రకాష్, సఖిలే పథ్వీరాజ్, చిన బాబు, యలమంచిలి సురేష్, మీరా సాహెబ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు. గర పంచాయతీ కార్యాలయం వద్ద కమిషనర్ రవివర్మ, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎం వి.సుబ్బలక్ష్మి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ ఎం ప్రవీణ్, కళాశాలులు, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల వద్ద, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన బ్యాంక్ లు, పోస్టు ఆఫీస్ కార్యాలయాల వద్ద గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.

ఆలమూరు: రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా మండల పరిధి 18 గ్రామాల్లో వాడవాడలా పాఠశాలలో, సచివాలయాలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఆయా ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆదివారం ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, ఎంపీడీవో ఏ.రాజు లు జాతీయ జెండాను ఆవిష్కరించారు కార్యక్రమంలో మండల పరిషత్తు ఎఒ మెహర్ ప్రకాష్, సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు : పి.గన్నవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున నగరంలో పార్టీ కార్యాలయం లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం డిసిసి అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు అప్పన శ్రీరామకష్ణ, చిట్టాల జోగేశ్వరరావు, నీతిపూడి బాల సత్యనారాయణ, కొండేటి సాలిన్ బాబు,కొండేటి వెంకటేశ్వరరావు,జాలెం వంశీ,తవిటికి కిషోర్, బల్ల కీర్తిరైన, కె.పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మామిడికుదురు రెవెన్యూ కార్యాలయము వద్ద తహశీల్దార్ వైవి.సుబ్రహ్మణ్య చారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయము వద్ద ఎంపిడిఒ కుసుమ వెంకటేశ్వరరావు, నగరం పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ చైతన్య కుమార్, విద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఇఒ లక్ష్మీనారాయణ, పాశర్లపూడి పంచాయతీ వద్ద కార్యదర్శి జి.వాసు, ఈదరాడ పంచాయతీ వద్ద కార్యదర్శి పివిఎస్ఆర్‌కె.రాజు, పాశర్లపూడి లంక పంచాయతీ వద్ద కార్యదర్శి డి. సురేష్, నగరం పంచాయతీ వద్ద ఇఒపిఆర్‌డి అడబాల శ్రీనివాసరావు, మామిడికుదురు మెయిన్ స్కూల్ వద్ద హెచ్‌ఎం కొమ్ముల వీర రాఘవరావు, ఆయా హైస్కూల్స్ వద్ద ఆయా హెచ్‌ఎంలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: మండల గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కపిలేశ్వరపురం ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ కె.రత్నకుమారి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ పి.చిన్నారావు, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఒ ఎ. గజలక్ష్మి , అంగర పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ డి.రవికుమార్ జాతీయపతాకాలను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు , కార్యదర్శులు, పాఠశాలలు వద్ద ఎంఈఓ తాతారావు, పాఠశాలల హెచ్‌ఎంలు, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్య వేణి, దుర్గారావు, జడ్‌పిటి సభ్యుడు పుట్ట పూడి వీర వెంకట సూర్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు తదితరులు, పాల్గొన్నారు.

పి.గన్నవరం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా పి.గన్నవరం హైస్కూల్లో ఆదివారం జాతీయ పతాకాన్ని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ కెవి.ప్రసాద్, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ పి.శ్రీపల్లవి, పోలీస్టేషన్ వద్ద ఎస్ఐ శివకృష్ణ, పి.గన్నవరం పంచాయతీ వద్ద కార్యదర్శి ఎన్‌విపి.సత్యనారాయణమూర్తి, నాగుల్లంక పంచాయతీ వద్ద కార్యదర్శి జివి.మైథిలి, ముంగండ పంచాయతీ వద్ద కార్యదర్శి పి.శ్రీనివాస్, కె.ముంజవరం పంచాయతీ వద్ద కార్యదర్శి కె.పట్టిలింగం, పోతవరం పంచాయతీ వద్ద కార్యదర్శి జి.లక్ష్మీ నారాయణ, వాడ్రేవుపల్లి పంచాయతీ వద్ద డి.కృష్ణాజీ, వైవిపాలెంలో కార్యదర్శి వెంకటరమణ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయినవిల్లి : రాజ్యాంగ పరిరక్షణ అందరి లక్ష్యం కావాలని పలువురు వక్తలు సూచించారు భారత గణతంత్ర దినోత్సవం మాలమహానాడు మండల అధ్యక్షుడు గిడ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా ముక్తేశ్వరంలోని అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో న్యాయవాది బడుగు భాస్కర్ జోగేష్, నేరేడు మిల్లి సత్యనారాయణ, మద్దాల చంటి బాబు, గోసంగి బంగార్రాజు, వార లక్ష్మీ నరసింహారామ్, సరెళ్ళ సత్యనారాయణ, వస్కా శ్యాం సుందర్, పరమట నాని,మాగాపు ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: గణతంత్ర దినోత్సవ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ వివిఎస్.దివాకర్, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ పిఆర్‌సి.రాజ్‌కుమార్, ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యాలయ వద్ద జాతీయ పతాకాలను ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు.

ఆత్రేయపురం: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి కుండా అన్నపూర్ణ, ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకట్రామన్ ముందుగా జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపిడిఒ బికెఎస్ఎస్. వెంకట రామన్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

రావులపాలెం: స్థానిక ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం వద్ద ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పాల్గొన్నారు. తొలుత ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలకేంద్రం రావులపాలెం, పొడగట్లపల్లి, రావులపాడు, గోపాలపురం, ఈతకోట, ఊబలంక, దేవరపల్లి, కేతరాజుపల్లి, కొమరాజులంక, లక్ష్మీపోలవరం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బియం.ముక్తేశ్వరరావు, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఇ.మహేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకష్ణ, బండారు సంజీవ్, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, అధికారి నాగు,అల్లూరి పెదక్రష్ణంరాజు, సఖినాల గణపతి, బండారు శ్రీనివాస్, తదితరులు, ఎస్ఎంసి చైర్మన్లు, సచివాలయం సిబ్బంది కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

కొత్తపేట: ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జనవిజ్ఞాన వేదిక కోనసీమ జిల్లా కార్యదర్శి కెవి.రమణ పతాకావిష్కరణ చేశారు. తదనంతరం రాజ్యాంగ పీఠికలో పొందుపరచబడిన అంశాలను పిల్లలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. పిల్లలు అనేక దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బుద్ధచంద్రదేవ్, అకడమిక్ డైరెక్టర్ సాహిత్య, సాంఘికోపాధ్యాయులు ఎపస్సార్ మూర్తి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పతాకావిష్కరణ అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ మహేష్ కుమార్

ఉప్పలగుప్తంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహశీల్దార్

ఆలమూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలు

ముక్తేశ్వరంలో గణతంత్ర వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

కొత్తపేటలో రిపబ్లిక్ డే వేడుకలు

పి.గన్నవరంలో జెండా ఆవిష్కరించిన ఎంఎల్ఎ గిడ్డి

ముమ్మిడివరం మండల పరిషత్ కార్యాలయం వద్ద రిపబ్లిక్ డే వేడుకలు

రావులపాలెంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎంఎల్ఎ బండారు

నగరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరసన

ప్రజాశక్తి - అమలాపురం

సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్తంగా రాజ్యాంగ పరిరక్షణకై దేశవ్యాప్త పిలుపు మేరకు ఆదివారం అమలాపురం గడియార స్తంభం వద్ద ప్రజాకార్మిక సంఘాలు, కార్మిక సంఘాలు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరావు, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు దుర్గా ప్రసాద్, నూకల బలరాం, కోశాధికారి కృష్ణవేణి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు, 108 రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ 10 ఏళ్ల కాలంలో రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని, పౌరుల హక్కులకు భంగం వాటిల్లిందని, మనుధర్మ శాస్త్రాన్ని తిరిగి ప్రతిష్ఠించేందుకు మతోన్మాద శక్తులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయన్నారు. ఇటువంటి సమయంలో రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడం ప్రతి భారత పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు. కనీసం అంబేద్కర్ పేరుని తలుచుకోవడాన్నీ కూడా వివాదం చేస్తున్నారని విమర్శించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రైతులకు గిట్టుబాటు ధర చట్టం చేసేంతవరకు, కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోట్లు రద్దు చేసేంతవరకు, ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు, కార్పొరేట్ అనుకూల మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటానికి కార్మికులు, రైతులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉప అధ్యక్షులు భాస్కరరావు, ఆశ నాయకులు ఈశ్వరి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాంబాబు, భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షులు మోహనరావు, శివ, శ్రీను, శ్రీరామమూర్తి, శివాని, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

. క్రీడలను ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. గొల్లవిల్లిలో ఆదివారం ఎఎస్ఆర్ (అరిగెల శ్రీరంగయ్య) మెమోరియల్ స్టేట్ వాలీబాల్ టోర్నమెంట్ లోగోను ఎంఎల్ఎ ఆనందరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ అధ్యక్షులు మాజీ జడ్‌పిటిసి సభ్యుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో టోర్నమెంట్ గౌరవ అధ్యక్షులు, ఎంఎల్ఎ ఆనందరావు మాట్లాడారు. శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26, 27, 28, మార్చి 1న నాలుగు రోజులపాటు గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో డే అండ్ నైట్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని అన్నారు. గొల్లవిల్లిలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంటును విజయవంతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. కూటమి నాయకులు కలిసికట్టుగా కృషిచేసి కూటమి ప్రభుత్వం ప్రతిష్టను పెంపొందించాలని ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఆనందరావు కోరారు. సమావేశంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, టోర్నమెంట్ ప్రధాన కార్యదర్శి అరిగెల నరేష్, ముఖ్య సలహాదారు టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, ఉపాధ్యక్షులు మద్దింశెట్టి సురేష్, సలాది నాగరాజు, సంయుక్త కార్యదర్శులు గుత్తుల శ్రీనివాస్, గుత్తాల సుభాష్ చంద్రరావు, కోశాధికారి గనిశెట్టి తాతాజీ,సాంకేతిక సలహాదారు ఉంద్రు సుబ్బారావు (రాజబాబు), కార్యనిర్వాహక కార్యదర్శి,పిడి,గొలకోటి ఫణీంద్ర కుమార్ కార్యవర్గ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



వినియోగదారులపై ట్రూఅప్ ఛార్జీల భారం
అసలు కంటే కొసరే ఎక్కువ...

సిపిఎం రాష్ట్ర మహాసభల జయప్రదానికి పిలుపు

రాష్ట్ర మహాసభలు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమలాపురం

నెల్లూరులో ఫిబ్రవరి 1,2, 3 తేదీల్లో నిర్వహించనున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను అందరూ పాల్గొని జయప్రదం చేయాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. అమలాపురం గడియారం సెంటర్ వద్ద ఆదివారం సిపిఎం రాష్ట్ర మహాసభలకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అక్షరాస్యతా, సారా వ్యతిరేక ఉద్యమం, వ్యవసాయ కార్మిక, రైతు పోరాటాల పురిటిగడ్డ నెల్లూరులో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ మహాసభలు జయప్రదానికి అందరూ సహకరించాలన్నారు. భరతమాత ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందర య్య, డాక్టర్ రామచంద్రారెడ్డి, జక్కా వెంకయ్య, డాక్టర్ జెట్టి శేషారెడ్డి లాంటి యోధులు, పొనక కనకమ్మ, రచయిత్రి మొల్ల, మహాకవి తిక్కన, వెన్నెలకంటి రాఘవయ్య, బెజవాడ గోపాల్ రెడ్డి లాంటి ప్రముఖులు జన్మించిన సింహపురి గడ్డపై మహాసభలు నిర్వహించుకోవడం మనందరికి గర్వకారణం అని ఆయన అన్నారు. సిపిఎం రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కోరుకుంటోందన్నారు. మత సామరస్యం కోసం ప్రజలందరినీ ఐక్యం చేసిందన్నారు. దేశ సార్వభౌమత్వం, లౌకికవాదం, సమాఖ్య స్ఫూర్తి, సామాజిక న్యాయం, ప్రజా స్వామ్య విలువలకు కట్టుబడి దేశ సమగ్రత కొరకు ముందుండి పోరాడుతున్నది సిపిఎం అని అన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మి కులు, మహిళలు, విద్యార్థులు, యువజ నులు, నిరు ద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, మధ్యతర గతి రంగాల సమస్యలపై నిరంతరం ఆందో ళనలు నిర్వహిస్తోందన్నారు. సిపిఎం ప్రజలపై భారాలు మోపే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా నికరంగా పోరాడుతోందన్నారు. సిపిఎం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తోందన్నారు. సిపిఎం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహించేందుకు తోడ్పాటును అందించవలసిందిగా కోరుతున్నామని అన్నారు.. నెల్లూరులో నిర్వహించే రాష్ట్ర మహాసభలకు రాష్ట్రం నలుమూలల నుండి వేలాదిమంది ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరవుతారని మహాసభలను జయప్రదం చేసేందుకు ఆర్థికంగా, హార్థికంగా తోడ్పాటును అందించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్, ఎన్.బలరాం, కె.కృష్ణవేణి, జిల్లా నాయకులు పీతల రామచంద్రరావు, నాయకులు తాడి శ్రీరామమూర్తి, కె.గోపాల్, పి.శివ, బల్ల పర్వతాలు, పి.గోపాల్, విత్తనాల రాంబాబు, ఎం మోహన్‌రావు, ఎం.భాస్కరరావు, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో పాదయాత్ర

ప్రజాశక్తి -ఐ.పోలవరం

వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మురమళ్ళ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి హైస్కూల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సవరపు భైరమూర్తి, మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఉందుర్తి వీర వెంకటరావు, ఎంఆర్‌పిఎస్ ఐ.పోలవరం అధ్యక్షులు వుందుర్తి కిషోర్ హాజరయ్యారు. మంద కృష్ణమాదిగ సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డుకి ఎంపిక చేయడంపై రాష్ట్రవ్యాప్తంగా మాదిగలు అందరూ హర్షం వ్యక్తం చేశారని అన్నారు. ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షుల వుందుర్తి వీర వెంకట రావు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే కార్యక్రమంలో ప్రతి నియోజకవర్గ నుంచి వేల సంఖ్యలో మాదిగ లంతా తరలిరావాలన్నారు. .ఈ కార్యక్రమానికి ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు వీధి చిరంజీవి, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు వీధి నాగభూషణం, ఎంఇఎఫ్ నాగభూషణం, అమలాపురం ఎంఆర్‌పిఎస్ మాజీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వీధి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

సాగునీరు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - ఆలమూరు

రైతులకు సాగు నీరు అందించడమే లక్ష్యమనిమడికి నీటిపారుదల సంఘం అధ్యక్షులు సిహెచ్.వెంకట శివప్రసాద్ అన్నారు. పంట కాలువలు పేరుకుపోయిన చెత్తతో రైతులకు సకాలంలో నీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకుని మండలంలోని మడికి నీటిపారుదల సంఘం అధ్యక్షులు సిహెచ్.వెంకట శివప్రసాద్ కాలువల్లో పేరుకుపోయిన చెత్త, గుర్రపు డెక్కలను శుభ్రపరిచే విధంగా దగ్గరుండి ఆదివారం చర్యలు చేపట్టారు. ప్రస్తుతం రైతుల సమస్యలు తీర్చేందుకు జెసిబి సాయంతో తక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొత్తపల్లి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు పరిశీలిస్తున్న ప్రసాద్, తదితరులు

నేరాలు ఘోరాలు

20 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఆదివారం నిర్వహించిన దాడుల్లో ఇద్దరు వ్యక్తుల నుంచి 20 అక్రమ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ అర్జున్‌రావు తెలిపారు. పట్టణ పరిధిలో ఒక వ్యక్తి నుంచి 15 మద్యం సీసాలు, నీలాద్రి రావు పేటలో ఒక మహిళ నుంచి 5 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని ఇద్దరుపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడిన యువకుడి మృతి

ప్రజాశక్తి -ముమ్మిడివరం

బైపాస్ రోడ్ పై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుల్లో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అయినవిల్లి మండలం ఎరకలంకకు చెందిన వడ్డి సిరాజ్ (18), అనాతవరానికి చెందిన తాడి పల్లంరాజు మోటార్‌సైకిల్‌పై ముమ్మిడివరం వైపు వస్తున్నారు. ఈ సమయంలో కాకినాడ నుంచి మలికిపురం వెళుతున్న నల్లి వంశి, జి.మణికంఠ మోటార్‌సైకిళ్లు ఎదురెదురుగా ఢీకొనడంతో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని అమలాపురం ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా వడ్డి సిరాజ్ పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో కాకినాడ జిజిహెచ్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం సిరాజ్ మతి చెందాడు. ఈ ప్రమాదంలో గాయపడిన మిగిలిన ముగ్గురు యువకులు చికిత్స పొందుతున్నారు. ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రహదారిపై ట్రాలీ బోల్తా

ప్రజాశక్తి రాజానగరం

దివాన్ చెరువు జాతీయ రహదారిపై ఇనుప ఊచల ట్రాలీ లారీ రహదారి రోడ్డుకు అడ్డుగా తిరగబడింది. దీంతో సుమారు గంటన్నర ట్రాఫిక్ నిలిచిపోయింది. హుటాహుటిన రాజమహేంద్రవరం నుంచి భారీ క్రేన్ సాయంతో తొలగించారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. కాకినాడ నుండి గన్నవరం వెళుతుండగా సాంకేతిక లోపం వల్ల ఈ ప్రమాదం చోటు చేసకున్నట్టు తెలుస్తోంది.

కలుపు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చాగల్లు

మనస్తాపంతో కలుపు మందు తాగిన చాగల్లు మండలం మల్లవరం గ్రామానికి చెందిన కాలకంటి సూర్య చంద్రరావు (41) విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరణించినట్టు ఎస్ఐ ఎ.నరేంద్ర తెలిపారు. చంద్రరావుకు భార్య, ఇద్దరమ్మాయిలు ఒక అబ్బాయి ఉన్నారు. పొలం అమ్మగా వచ్చిన డబ్బుతో చంద్రరావు జల్సాలు, మద్యానికి ఖర్చు చేయడంతో ఇంట్లో వారు అడిగితే ఏం చెప్పాలో తెలియక ఈ నెల 19న కలుపు ముందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

భర్త, అత్తమామలు అదనపు కట్నం వేధింపులపై వివాహిత ఆదివారం సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీతానగరం గ్రామానికి చెందిన తంగిరాల అహల్యకు తెలంగాణ నాగోల్‌కు చెందిన తంగిరాల రామకృష్ణతో 2022లో వివాహం అయ్యింది. తొలుత వారి కాపురం సజావుగానే సాగింది. భర్త రామకృష్ణ పనికి వెళ్లకుండా అదనపు కట్నం తీసుకురావాలని అహల్యను స్టీల్ వాటర్ బాటిల్‌తో తల మీద కొట్టగా బాధితురాలికి చెవి వినపడకుండా పోయింది. అత్తమామలు, భర్త రామకృష్ణ వేధింపులపై ఆదివారం బాధితురాలు సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఎస్ఐ రామ్ కుమార్ తెలిపారు.

గాయపడిన బాలుడు మృతి

ప్రజాశక్తి - సీతానగరం

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. సింగవరం గ్రామానికి చెందిన చీకట్ల అఖిల్ వయసు (14) ఈ నెల 22న సింగవరం నుంచి రామచంద్రపురం జగనన్న కాలనీకి స్కూటీపై బంధువుల ఇంటికి వెళుతుండగా వాహనం అదుపు తప్పి కింద పడిపోయాడు. అఖిల్ తలకు బలమైన దెబ్బలు తగిలి గాయాల పాలయ్యాడు. కుటుంబ సభ్యులు వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం అఖిల్ మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వైద్యులు కుటుంబ సభ్యులకు అందించారు. తండ్రి చీకట్ల శివ ఫిర్యాదు మేరకు సీతానగరం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నూతన బోరును ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - సామర్లకోట

మహాశివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో తరలివచ్చే భక్తుల కోసం సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన నూతన బోరును ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి ఆదివారం ప్రారంభించారు. దాత సానిపల్లి కిషోర్ పద్మా దంపతుల ఆర్థిక సాయంతో మంచినీటి బోరును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ బల్ల నీలకంఠం, ట్రస్ట్ బోర్డ్ మాజీ ఛైర్మన్లు డాక్టర్ చందలాడ అనంత పద్మనాభం, కంటే జగదీష్ మోహన్‌బాబు, కూటమి నాయకులు విత్తనాల వెంకటరమణ, రాజా సూరిబాబు రాజు, అడబాల కుమారస్వామి, నిమ్మకాయల కిరణ్, యార్లగడ్డ చిన్ని, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

సిఐటియు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) కాకినాడ రూరల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో ప్రచురించిన క్యాలెండర్‌ను ఎంఎల్ఎ పంతం నానాజీ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ సిఐటియు కార్మికుల సమస్యల మీద రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ రూరల్ కార్యదర్శి తొట్టిపూడి రాజా, నాయకులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు, చింతపల్లి అజయ్‌కుమార్, సత్యనారాయణ, బలరాం, సంగీతరావు, దుర్గాప్రసాద్, రాంబాబు, ఏడుకొండలు, గోవింద్ పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

'ప్రజాశక్తి'తో ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జ్ ఎస్ఇ ఎన్.భారతి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

జిల్లాలో అన్ని సీజన్లను దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా గ్రామీణ నీటి సరఫరా పథకం ఇన్‌ఛార్జ్ ఎస్ఇ ఎన్.భారతి అన్నారు. తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం నిధులను కేటాయించిందని ఆమె వివరించారు. అన్ని ప్రాంతాలకు సక్రమంగా తాగునీటీని అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయడంతో పాటు చేతి పంపులన్నింటినీ మరమ్మతులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆమె పలు విషయాలను పంచుకున్నారు.

జిల్లాలో ఎన్ని రక్షిత మంచినీటి పథకాలు ఉన్నాయి.?

జిల్లాలో ప్రస్తుతం 3,384 చేతి పంపులు పని చేస్తున్నాయి. ఎక్కువగా ప్రత్తిపాడులో 466, తునిలో 456, రౌతులపూడి మండలంలో 390, శంఖవరం మండలంలో 340 ఉన్నాయి. రక్షిత మంచినీటి పథకాలు 792, సమగ్ర రక్షిత మంచినీటి పథకాలు 22 ఉన్నాయి.

జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి ఎలా ఉంది.?

జిల్లాలో 7 నియోజకవర్గాల్లో రూ.40766.11 లక్షల అంచనా విలువతో 874 పనులు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు రూ.16210.42 లక్షల ఖరీదైన 551 పనులు పూర్తి అయ్యాయి. 272 పనులు పురోగతిలో ఉన్నాయి. 51 పనులు ప్రారంభం కావాల్సి వుంది.

హౌసింగ్ కాలనీల్లో జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి ఎలా ఉంది.?

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో రూ.22124.61 లక్షల అంచనా విలువతో 673 పనులు మంజూరయ్యాయి. ఇందులో రూ.11153.89 లక్షల విలువైన 188 పనులు ఖరారు అయ్యాయి. ఇందులో 175 పనులు పూర్తి కాగా, 5 పనులు పురోగతిలో ఉన్నాయి. మరో 8 పనులు ప్రారంభం కావాల్సి ఉంది.

ఇంటింటికీ కొళాయి కనెక్షన్ల పరిస్థితి ఏంటి...

జిల్లాలో 385 పంచాయతీల్లో 667 ఆవాసాలున్నాయి. 3,89,205 గృహాలుండగా 3,15,568 నివాస గృహాలకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. 73,637 ఇళ్లకు కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది.త్వరలోనే వాటికీ కొళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు చేపడతాం.

సమగ్ర మంచినీటి పథకం నిర్వహణకు నిధులు కొరత ఉందా...

సమగ్ర మంచినీటి పథకం నిర్వహణకు సంబంధించి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరయ్యాయి. 20 పనులకు రూ.16.82 కోట్ల అంచనా విలువతో నిధులు మంజూరయ్యాయి. ఇప్పటి వరకూ రూ.38.86 లక్షలు ఖర్చు అయ్యాయి. ఇంకా రూ. 16.43కోట్లు మంజూరు కావాల్సి ఉంది.

జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు ?

జిల్లాలో రక్షిత మంచినీటి సరఫరా పథకాల మరమ్మతుల నిమిత్తం నాన్ సిఆర్ఎఫ్ గ్రాంట్ నుంచి ప్రతిపాదనలు రూపొందించాము. జిల్లాలో తాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాలను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి, సిఎండిఫ్ నిధుల నుంచి పనులు మంజూరు అయ్యాయి.

సమ్మర్ యాక్షన్ ప్లాన్ ఎలా ఉండబోతోంది...

తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయనున్నాం. బోర్లు, చేతిపంపులు, పైపులైన్లకు మరమ్మతులు చేపట్టడానికి ప్రతిపాదనలు తయారు చేస్తున్నాం. ప్రధానంగా కాకినాడ రూరల్ తూరంగి, మహాలక్ష్మి నగర్, వాకలపూడి, తాళ్ళరేవు మండలం తదితర ప్రాంతాలకు రవాణా సౌకర్యం ద్వారా ఏటా సరఫరా చేస్తున్నాం. ఈ ఏడాదీ ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నాం.

సేవలకు సత్కారం...

గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు విభాగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాలను అందించారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ల నుంచి వారు పురస్కారాలను స్వీకరించారు. అలాగే డివిజన్, మండల స్థాయిల్లోనూ ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు.

కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి నుంచి నుంచి అవార్డులు అందుకుంటున్న టీచర్లు లక్ష్మీనారాయణ, ఎం.శ్రీనివాస్, ఎం.గంగారామ్, ఎం.సూర్యభాస్కర్, ఎఒ జ్యోతి, తాళ్లరేవు తహశీల్దార్ త్రినాథరావు, గండేపల్లి కానిస్టేబుల్ వీరబాబు, డిపిఆర్ఒ సిబ్బంది సి.బాబూరావు, జె.సతీష్‌బాబు, కరప మాజీ సర్పంచ తాతీలు, కరప ఎస్ఐ సునీత, గండేపల్లి ఎంపిడిఒ బుజ్జి, పెద్దాపురం వ్యవసాయ డిప్యూటీ డైరెక్టర్ హరి, పులిమేరు వ్యవసాయ సహాయకుడు అఖిల్, యు.కొత్తపల్లి ఇఒపిఆర్‌డి హరికృష్ణ, ఏలేశ్వరం లైబ్రేరియన్ కవికొండల సత్యనారాయణ

తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి నుంచి అవార్డులు అందుకుంటున్న తాళ్లపూడి ఎంపిడిఒ రమణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్‌కె.రామచంద్ర, ధవళేశ్వరం ఎస్ఐ హరిబాబు, గోకవరం పంచాయతీరాజ్ ఎఇ అబ్బాయిదొర, గోకవరం ఎంపిడిఒ గోవింద్, కడియం విఆర్ఒ శ్రీనివాసకృష్ణ, విఆర్ఎ వీర్రాజు, కడియం హెచ్ఒ సుధీర్, కడియం ఎంపిడిఒ రమేష్, కడియం ఎస్ఐ దుర్గాప్రసాద్, జైలు మాస్టర్ శ్రీనివాస్

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ కలెక్టర్ మహేష్‌కుమార్ నుంచి పురస్కారాలు తీసుకుంటున్న అధికారులు వరుసగా... డిసిఒ మురళీకృష్ణ, ఆలమూరు తహశీల్దార్ కార్యాలయం గుమస్తా కెవివి.సుబ్రహ్మణ్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి పిఎం.గోవిందరెడ్డి, అంబాజీపేట ఎంపిహెచ్ఒ ప్రసాద్, అమలాపురం డాక్టర్ అన్నపూర్ణ, ఆత్రేయపురం ఎంపిడిఒ వెంకటరమణ, ఆత్రేయపురం ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, అమలాపురం డాక్టర్ సందీప్, కొత్తపేట పల్లాలమ్మ ఇఒవెంకటేశ్వరరావు, కొత్త పేట ఆర్‌డిఒ శ్రీఖర్, ముమ్మిడివరం ఎంపిడిఒ వెంకటాచారి, పి.గన్నవరం కానిస్టేబుల్ నరేష్, రామచంద్రపురం ఎఇలు రమణ, ఎంవి.రమణ, రామచంద్రపురం ఆర్‌డిఒ అఖిల, సొసైటీ సిఇఒ పెంకే వెంకటరమణ, కొత్తపేట ఎస్ఐ సురేంద్ర, ఉప్పలగుప్తం ఫీల్డ్ అసిస్టెంట్ ధనలక్ష్మి

ఘనంగా క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - అయినవిల్లి

క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న కృష్ణారెడ్డి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అయినవిల్లి మండలం సిరిపల్లి జడ్పి ఉన్నత పాఠశాల్లో జిల్లా,గ్రామ సచివాలయం ఇంజినీర్ల అసోసియేషన్ అధ్వర్యంలో డ్రీమ్-2కె25 పేరుతో క్రీడా సంబరాలు జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి పి.కృష్ణా రెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇలాంటి కార్యక్రమలు మానసిక ఉల్లాసాని, సంతోషాన్ని కలిగిస్తాయని అన్నారు. ఉద్యోగుల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డిఇఇ అన్యం రాంబాబు, అమలాపురం పిఆర్ డిఇఇ పిఎస్.రాజ్‌కుమార్, జిల్లా ఎఎస్ఇ అధ్యక్షుడు కాలే సురేష్, రాష్ట్ర మీడియా కార్యదర్శి గోవింద్ బాబు, జిల్లా అసోసియేషన్ సభ్యులు షాలేంరాజ్, వివేక్, సంతోష్, సాయికష్ణ,గౌతమ్ రాజ్, అశోక్, ఇతర ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాలగ్గున్నారు.

నటుడు బాలకృష్ణకు పలువురి అభినందన

ప్రజాశక్తి - యంత్రాంగం

కేంద్ర ప్రభుత్వం 76వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా 139 మందికి పద్మ పురస్కారాలను ప్రకటించింది. వారిలో సినీనటుడు, హిందూపురం ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్ ప్రకటిచింది. ఈసందర్బంగా ఆయనకు పలువురు ఆదివారం అభినందనలు తెలిపారు.

రామచంద్రపురం: సినీనటుడు నందమూరి బాలకష్ణ పద్మభూషణ్ అవార్డు రావడంపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఆదివారం మాట్లాడుతూ బాలకృష్ణకు పద్మ భూషణ్ అవార్డు దక్కటం ఆంధ్ర ప్రజలందరికీ గర్వకారణం అన్నారు .**రాజోలు:** సినీనటుడు బాలకృష్ణకు పద్మ భూషణ్ ప్రకటించడంపై టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,పెద్దపురం నియోజకవర్గ పరిశీలకులు బోళ్ళ వెంకట రమణ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్బంగా తాటిపాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సినిమా, రాజకీయ, సేవా రంగాల్లో బాలకృష్ణ అంకితభావం, ప్రజాసంక్షేమాన్ని కాంక్షించి పని చేశారని ఉద్ఘాటించారు.

కృష్ణవేణిని కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు, జనసేన నేత గారపాటి శ్రీనివాస్ చౌదరి, పార్టీ శ్రేణులతో వెళ్లి కాకినాడలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణిని ఆమె నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి మాట్లాడుతూ జనసేన పార్టీ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న కష్ణవేణికి అభినందనలు ఆమెను సత్కరించామన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి వారిని పార్టీ అధినేత గుర్తించుకుంటారని కృష్ణవేణి అన్నారని శ్రీనివాస్ చౌదరి తెలిపారు.

డాక్టర్ మలిరెడ్డి సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

విద్యా వైద్య రంగాలకు డాక్టర్ మలిరెడ్డి వెంకట్‌రాజు చేసిన సేవలు చిరస్మరణీయమని డాక్టర్ ఎంవిఆర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఛైర్మన్, బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత జోనల్ మేనేజర్ రెడ్ల శేషగిరిరావు కొనియాడారు. ఆదివారం గొల్లప్రోలులోని డాక్టర్ మలిరెడ్డి వెంకటరాజు పాఠశాలలో వెంకట రాజు స్మారక సభను నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని డాక్టర్ పసుపులేటి మధుసూదన్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ వెంకట్రాజు వైద్యవృత్తి కొనసాగిస్తూనే సమాజాభివృద్ధికి పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ కష్ణవేణి, డాక్టర్ ఎం వి ఆర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ పబ్బినీడి రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - కరప

మండలంలోని నడకుదురుకి చెందిన వెంకటరమణ మెడికల్స్ అధినేత, కరప మండల కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యాసలపు విష్ణుమూర్తి, వెంకట సాయి క్లినిక్ లు సంయుక్తంగా గురజనాపల్లి శివారు అడవిపూడిలోని ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనుసూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పంపన కన్నారావు, గ్రామ పెద్ద కోట శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

3వ రోజు నాటిక పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని చంద్రమాంపల్లిలో స్నేహ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటికుల పోటీలు 3 వరోజు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎపి సాంస్కృతిక నాటక పరిషత్తుల సమాఖ్య అధ్యక్షులు బుద్దాల వెంకట రామారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంపన దయానంద బాబు, గొందేసి రాజా పాల్గొన్నారు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
అనాతవరం బ్రాంచి
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది చూపబడిన ఖాతాదారులు మా బ్రాంచి యందు తమ బంగారు ఆభరణములు హామీపై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చిననూ అప్పులు తిరిగి చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనల ప్రకారం **తేదీ.19.02.2025న సా॥ 4.00 గం॥ల నుండి బ్యాంకు ఆవరణలో** బంగారు ఆభరణములు బహిరంగ వేలం వేయబడును.

అకౌంట్ నెం.	ఖాతాదారుని నెం.	ప్రస్తుత బకాయి తేదీ.24.01.2025 నాటికి	స్థూల బరువు గ్రా॥లలో
072603214001648	**లేటు తూనుగుంట్ల వెంకట హనుమంతరావు, తండ్రి : లేటు రంగారావు,** చిరునామా: 8-63, మార్కెట్ వీధి, ముమ్మిడివరం, ముమ్మిడివరం మండలం, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533216	రూ. 3,08,708.71 పై.	84.300

షరతులు నియమ నిబంధనలు మరియు ఇతర వివరములు కొరకు బ్రాంచిని సంప్రదించగలరు.
ఫోన్ నెం.: 08856-248425, మొబైల్ నెం.: 89259 50726

తేది: 27.01.2025 బ్రాంచ్ మేనేజర్

యానాంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొన్నారు. పోలీసుశాఖ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విజేతలకు బహుమతులు అందించారు.

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE AT KAKINADA
O.P.No.14/2022

Between:-
A.P.STATE FINANCIAL CORPORATION,Represented by its Branach Manager,Kakinada. **...Petitioner**
And
M/s Vensa Biotek Ltd.,Rep., byits Managing Director, Sri. B.Ravin dranadh, S/o.Venkataraju, D.No.16-1-37B, Kottur, Samalkota, E.G.District, & Others **... Respondents**
To.
1. M/s Vensa Biotek Ltd.,Rep., byits Managing Director, Sri. B.Ravin dranadh, S/o.Venkata raju, D.No.16-1-37B,Kottur, Samalkota, E.G.District,
5. Sri B.Ravindranadh S/o. Venkata Raju,D.No.16-1-37B,Kottur, Samalkota, E.G.District,
6. Sri V. Gopikrishna Executive Director M/s Vense Biotek Ltd, B7,SBI Colony Peddapuram, E.G.District.

పై నెంబరు పిటీషన్‌లో 1వ ,5వ మరియు 6వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు **ది.30-01-2025** తేదికి వాయిదా వేసినారు మీరు ఆ రోజు ఉదయం **గం॥ 10.30** ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై పిటిషను మ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
KARRA VENU
Advocate, Kakinada
Cell 9848548272

మహారాజశ్రీ 9వ అదనపు జిల్లా కోర్టు కొవ్వూరు,పశ్చిమగోదావరిజిల్లా/తూర్పు గోదావరిజిల్లా
I.A.No.1051/2024in
O.S.No.93/2015

Between
Gvda Sitaramanjaneyalu and Others **...వాదులు**
and
Gvda Venkataramana Sitaramanjaneyulu and Others **...ప్రతివాదులు**

పై నంబరు దావాలోని **I.A.No.1051/2024లో** యిందలి ప్రతివాదులు అయిన
అర్.5. శ్రీమతి మద్దిపాటి రామలక్ష్మి,
అర్.6. మద్దిపాటి గంగాధర్‌రావు,
అర్.7. మద్దిపాటి సుబ్బారావు,
అర్.11. ముల్లంగి సాలమరాజు,
అర్.12. ముల్లంగి సక్కుబాయి,
అర్.16. శ్రీమతి ప్రత్తిపాటి నాగమణి,
అర్.17. శ్రీమతి పెందుర్తి భారతి,
అర్.21. శ్రీమతి గారపాటి రామలక్ష్మి తులసి,
అర్.22. బిక్కిన రామారావు,
అర్.23. బిక్కిన సాయిక్రిష్ణ,
అర్.26. ఏలేటి ప్రకాశం, వార్లకు శ్రీ కోర్టు వారు ఎన్నిమార్లు మీకు నోటీసులు పంపించినను కావాలని కాలయాపన చేస్తు తిరస్కరిస్తున్నారు. అందువలన **ది.03-02-2025** సం॥రం తేదీన మీరు స్వయముగా కాని మీ లాయరు గారు ద్వారా హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియ పరచవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
ఎం.డి.వరప్రసాద్
కొవ్వూరు అడ్వకేట్
27-01-2025 సెల్:9440596157